ఘనంగా వసంత పంచమి వేడుకలు


జానకంపేట ప్రభుత్వ పాఠశాలలో పూజలు


అంక్సాపూర్ హైస్కూల్లో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీటీసీ మిట్టపల్లి లక్ష్మి దంపతులు


ఆర్మూర్‌టౌన్: సరస్వతి ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

జిల్లా వ్యాప్తంగా ఆలయాలు, పాఠశాలల్లో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో సరస్వతి అమ్మవారి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు. – సాక్షి నెట్‌వర్క్


వర్ని: పూజలు చేస్తున్న అధ్యాపకులు


నలంద పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

క్లుప్తంగా

విరాళం అందజేత

నందిపేట్(ఆర్మూర్): వన్నెల్ కే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హన్మాన్ మందిర నిర్మాణానికి ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి రూ.లక్షా నూట పదహారు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఫర్టిలైజర్ డ్రోన్ ..



నందిపేట్(ఆర్మూర్): ఇఫ్కో నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ డ్రోన్‌తో పాటు పవర్ జనరేటర్‌ను బుధవారం కుద్వాన్‌పూర్ సొసైటీ చైర్మన్ కార్తీక్‌రెడ్డికి అందజేశారు. ఈ మేరకు ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి చేతుల మీదుగా వాటిని ప్రారంభించారు. ఇఫ్కో డీఎం సాయిశివ, మాజీ సర్పంచు కాటిపల్లి కృష్ణారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు లోక హన్మండ్లు, సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా గజ్జల పూజ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో నటరాజ నృత్యానికేతన్ ఆధ్వర్యంలో ఘనంగా గజ్జల పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 9 మంది విద్యార్థులతో నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపకులు మాడవేటి నారాయణ సమక్షంలో చిన్నారులకు గజ్జ పూజ కార్యక్రమం చేపట్టారు. అనంతరం చిన్నారులను తల్లిదండ్రులు, గురువులను ఆశీర్వదించారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రాజరాంనగర్ అంగన్‌వాడి కేంద్రంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో భార్గవి పాల్గొని అంగన్‌వాడి కేంద్రంలో గల చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో జ్యోతి, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్, పెన్నుల అందజేత



రుద్రూర్: పోతంగల్, రుద్రూర్, కోటగిరి మండలాల్లో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆలయాల్లో అభిషేకం, పూజలు నిర్వహించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని సర్వస్వతి మాతకు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి వచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రామరాజు, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, వాణి సాహితి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ లోగం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయండి

నందిపేట్(ఆర్మూర్): అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ పిలుపు మేరకు ఈ నెల 16న చేపట్టే బంద్‌ను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు కె.గంగాధర్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో ఢిల్లీలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండు చేశారు. రాజలింగం, అనంతరావు, దేవన్న పాల్గొన్నారు.

సమ్మె వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

రుద్రూర్: ఈ నెల 16న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య పిలుపునిచ్చారు. కోటగిరి మండల కేంద్రంలో బుధవారం సార్వత్రిక సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను అవిష్కరించారు. చక్రపాణి, దుబాస్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ సైన్స్ కార్మికుల సమ్మె నోటీసు

రుద్రూర్: ఫిబ్రవరి 16న కార్మిక సంఘాలు తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ సమ్మెలో పాల్గొంటామని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు రుద్రూర్ ఫుడ్ సైన్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట్ రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ, జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా సమ్మెలో పాల్గొంటామని పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, యూనియన్ అధ్యక్షురాలు ఉమా ఉన్నారు.

వినయ్‌రెడ్డిని కలిసిన విండో చైర్మన్



మాక్లూర్: మాక్లూర్ సొసైటీ ఇన్‌చార్జి చైర్మన్ భూరోల్ల అశోక్ బుధవారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత పొద్దుటూరి వినయ్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆర్థికంగా, రాజకీయంగా తనను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో చేర్చుకుని పదవి వచ్చేందుకు కృషి చేసినందుకు అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పథకాలే బీజేపీని మళ్లీ గెలిపిస్తాయి

ఆర్మూర్‌టౌన్: దేశంలో ప్రధాన మంత్రి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీజేపీని మళ్లీ గెలిపిస్తాయని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి వెంకటేశ్వర కాలనీలో బీజేపీ పార్లమెంట్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి పనులు మోదీ హయాంలో జరిగాయన్నారు. తాను 5 సంవత్సరాలు ఎంపీ పదవి కాలంలో ఎటువంటి అవినీతి మచ్చలేకుండా ముందుసాగాను అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. బీజేపీ


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అర్వింద్

జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, బీజేపీ నాయకులు పల్లె గంగారెడ్డి, యమాద్రి భాస్కర్, నర్సింహారెడ్డి, ద్యాగ ఉదయ్, దోండి ప్రకాష్, కలిగోట ప్రశాంత్, మందుల బాలు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పీఎం జన ఔషధి కేంద్రాల ఏర్పాటు

బాల్కొండ: సామాన్యులకు కావాల్సిన మందులు చౌక ధరలో అందుబాటులో ఉండాలనే కాంక్షతోనే ప్రధాని నరేంద్ర మోదీ పల్లెల్లో పీఎం జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. బుధవారం మెండోరా మండల కేంద్రంలో పీఎం జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజలు వికసిత్ భారత్ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ వల్ల పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు నడ్పి సాయన్న, నాయకులు సాయిరెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

కమనీయంగా వేంకటేశ్వరుడి కల్యాణోత్సవం

బాల్కొండ: మెండోరా మండల కేంద్రంలో కల్యాణ వేంకటేశ్వరుడి కల్యాణోత్సవం బుధవారం కమనీయంగా నిర్వహించారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

వైభవంగా పెద్దమ్మ తల్లి జాతర

కమ్మర్‌పల్లి: కోనసముందర్‌లో బుధవారం పెద్దమ్మ తల్లి జాతరను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకొని ముదిరాజ్ కుల సంఘం సభ్యులు గ్రామం నుంచి బోనాలను నెత్తిన పెట్టుకొని పెద్దమ్మ తల్లి ఆలయానికి తీసుకెళ్లారు. పూజలు నిర్వహించి, బోనాలను సమర్పించారు.

జగదాంబ దేవి జాతర

కమ్మర్‌పల్లి: బషీరాబాద్‌లో బుధవారం వసంత పంచమిని పురస్కరించుకొని జగదాంబ దేవీ జాతరను వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చారు. సాయంత్రం రథోత్సవం కార్యక్రమం నిర్వహించగా, భక్తులు తాడుతో రథాన్ని లాగారు. కాంగ్రెస్ నాయకులు సునీల్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.


బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

భక్తి శ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవాలు


చిట్టాపూర్‌లోని సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణాలయంలో..

బాల్కొండ/నవీపేట/ఎడపల్లి/రుద్రూర్ : బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ సాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవం, బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీకృష్ణాలయ మొదటి, ముప్కాల్ మండలం వేంపల్లి హనుమాన్ ఆలయ మొదటి, ఎడపల్లి మండలం ఏఆర్‌పీ క్యాంపులో రామమందిర 12వ వార్షికోత్సవం, నవీపేట మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ, పోతంగల్ మండల కేంద్రంలోని షిర్డీ సాయి ఆలయ 21వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల అన్నదానం నిర్వహించారు. ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సమ్మెకు వామపక్ష విద్యార్థి సంఘాల మద్దతు

బోధన్‌టౌన్(బోధన్): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు వామపక్ష విద్యార్థి సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని విద్యార్థి సంఘాల నాయకులు అంజలి తెలిపారు. బుధవారం పట్టణంలోని పీఆర్‌టీయూ భవనంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్‌బీ, ఏఐఎఫ్‌డీఎస్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ 10 సంవత్సరాల పాలనలో దేశ ప్రజలకు చేసింది ఏమి లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేశారని విమర్శించారు. నాయకులు సాయికుమార్, మోసిన్, రాజన్న, కార్తిక్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వామపక్ష విద్యార్థి నాయకులు

ఘనంగా మన్మథ స్వామీజీ జయంతి

బోధన్ రూరల్/బోధన్: బోధన్ పట్టణ, మండల వీరశైవ జంగమ–లింగాయత్ సమాజం, భజన మండలి ఆధ్వర్యంలో సంత శిరోమణి మన్మథ స్వామీజీ జయంతి ఉత్సవం బుధవారం వసంత పంచమి రోజు ఏకచక్రేశ్వర శివాలయంలో ఘనంగా నిర్వహించారు. వీరశైవ భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి మందిరంలో భజన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, డోలారోహణము నిర్వహించారు. వీరశైవ జంగమ లింగాయత్ పట్టణ సభ్యులు నర్సింగప్ప, లక్ష్మణ్ పటేల్, శంకరప్ప, నాగభూషణం పటేల్, తదితరులు పాల్గొన్నారు.


డోలారోహణం నిర్వహిస్తున్న భక్తులు

విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలి

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి



ఆర్మూర్‌టౌన్: ప్రతి ఒక్క విద్యార్థిని ఉన్నత చదువులు అభ్యసించాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆర్మూర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నూతనంగా నిర్మించిన వేదిక, భోజనశాల గదిని, ఇతర గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ బాలికల పాఠశాలను తెలంగాణలో రోల్ మోడల్‌గా తయారు చేసే విధంగా కృషిచేస్తానన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.

పీఎం కిసాన్ ఈ-కేవైసీపై అవగాహన సదస్సు



ఆర్మూర్‌టౌన్: ఆలూర్ మండల కేంద్రంలో బుధవారం పీఎం కిసాన్ ఈ-కేవైసీపై రైతులకు వ్యవసాయ అధికారి వసుధం అవగాహన సదస్సును నిర్వహించారు. రైతులు కేవైసీ చేసుకోవాలని, ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆలూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, స్థానిక రైతులు పాల్గొన్నారు

మల్లన్న గుట్ట రోడ్డుకు మోక్షం

బాల్కొండ: మండల కేంద్రంలోని పాత జాతీయ రహదారి–44 నుంచి మల్లన్న గుట్ట వరకు గల రోడ్డుకు గత ప్రభుత్వం రూ.2.56 కోట్ల నిధులను మంజూరు చేసింది. కానీ పనులు కొంత కాలంగా ముందుకు సాగలేదు. ప్రస్తుతం రెండు రోజుల వ్యవధిలోనే పనులు ప్రాంభించి తారు రోడ్డు కూడ వేశారు. ఈ నెల 23 నుంచి మల్లన్న గుట్ట ఆలయ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. తారు రోడ్డు పనులు కూడ పూర్తి కావడంతో ఆలయ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన



మాక్లూర్: వసంత పంచమిని పురస్కరించుకుని బుధవారం వల్లభాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రామానికి చెందిన ఎస్ రాజేశ్వర్‌రావు సరస్వతిదేవి విగ్రహాన్ని రూ.20 వేలతో కొనుగోలు చేసి పాఠశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ శిలారి మంజుల సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఇసుక అక్రమార్కుల ఆగడాలను అరికట్టండి

రెంజల్(బోధన్): ఇసుక అక్రమార్కులు రెచ్చిపోతున్నారని, వారి ఆగడాలను అరికట్టాలని కోరుతూ కందకుర్తి గ్రామ రైతులు అధికారులను కోరారు. బుధవారం రెంజల్ తహసీల్దార్ రాంచందర్‌తో పాటు పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రాలను అందించారు. రోడ్ల వెంట కాకుండా పంటపోలాల నుంచి టిప్పర్లు, ట్రాక్టర్లలో తరలించడంతో పంట పొలాల రోడ్లు ధ్వసమవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే ఎదురుదాడులకు పాల్పడుతున్నారని వాపోయారు. చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ సాయిలు, ఉప సర్పంచ్ యోగేశ్, రైతులు పాల్గొన్నారు.

సమష్టి సంఘ కల్యాణ మండపానికి భూమిపూజ

ఎడపల్లి(బోధన్): జానకంపేటలో 29 కుల సంఘాల ఆధ్వర్యంలో సమిష్టి సంఘం కల్యాణ మండపానికి బుధవారం కుల సంఘాల పెద్దల సమక్షంలో భూమి పూజ నిర్వహించారు కమిటీ అధ్యక్షులు మా దోస్తు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. మండప నిర్మాణానికి సహకరిస్తున్న కుల సంఘాల పెద్దలకు ప్రజాప్రతినిధులకు, సంఘం డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీపీలు భాస్కర్ రాజ్, వరద గౌడ్, గ్రామ పెద్దలు గుండ్ల గంగాధర్, గద్ద సాయిలు, విజయ్ కుమార్ గౌడ్, బాల లింగం, తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన పీడీఎస్ బియ్యానికి వేలంపాట


వేలం పాట నిర్వహిస్తున్న తహసీల్దార్ రాంచందర్

రెంజల్(బోధన్): గతంలో అధికారులు పట్టుకున్న పీడీఎస్ బియ్యం నిల్వలకు బహిరంగ వేలం పాట నిర్వహించగా సాటాపూర్‌కు చెందిన వ్యాపారి దక్కించుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం రెంజల్ తహసీల్ కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించగా.. బియ్యాన్ని దక్కించుకునేందుకు వ్యాపారులు పోటీపడ్డారు. సుమారు 330 క్వింటాళ్ల బియ్యానికి ఐదుగురు వ్యాపారులు పోటీపడ్డారు. సర్కారు పాటగా కిలో బియ్యం రూ.20 ధరను నిర్ణయించగా వ్యాపారులు పోటీపడటంతో కిలో రూ.26.50లకు దక్కించుకున్నారు. వేలం ద్వారా రూ. 8 లక్షల 54 వేల ఆదాయం లభించినట్లు తహసీల్దార్ రాంచందర్ తెలిపారు. బియ్యం దక్కించుకున్న వ్యాపారి మిగిలిన సొమ్మును చలానా రూపంలో చెల్లిస్తే బియ్యాన్ని అప్పగిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ అశ్వాఖ్ అహ్మద్ పాల్గొన్నారు.

మారుతి మందిరం దుకాణం వేలం

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని మారుతి మందిరం ఆవరణలో గల 1వ నెంబర్ దుకాణానికి బుధవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అధికారులు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఏడుగురు పాల్గొన్నారు. నెలకు దుకాణం కిరాయిని అధికారులు రూ.15 వేలకు నిర్ణయించారు. రాజుపటేల్ అనే వ్యక్తి రూ.27,500 అత్యధికంగాం వేలం పాడి దుకాణాన్ని దక్కించుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ రాములు, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహరాజ్ పాల్గొన్నారు.


వేలం నిర్వహిస్తున్న దేవాదాయ శాఖాధికారులు

శిఖం భూములను కాపాడాలని వినతి

మాక్లూర్: చెరువుల శిఖం భూములు కాపాడాలని కోరుతూ బుధవారం చిక్లీ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తహసీల్దార్ మహ్మద్ షబ్బీర్‌కు వినతి పత్రం అందజేశారు. పెద్ద చెరువుతో పాటు మరి కొన్ని చెరువుల భూములను స్థానికంగా కొందరు కబ్జా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాకుండా విచ్చల విడిగా మొరం తవ్వకాలు జరిపి వ్యాపారం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. చిక్లీ శివారులో ఉన్న పెద్ద చెరువుతో పాటు చిన్న చితక కుంటల శిఖం భూములు ఇప్పటికే కబ్జాకు గురయ్యాయని వాటన్నింటిని వెలికి తీసి కబ్జాదారులపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. లేకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వినతి పత్రం ద్వారా తెలియజేశారు.


ఫిర్యాదు చేస్తున్న చిక్లీ వీడీసీ సభ్యులు

బాధ్యతల స్వీకరణ

జిల్లా వ్యాప్తంగా పలువురు అధికారుల బదిలీలు జరిగిన సంగతి తెల్సిందే. బుధవారం తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్


గజానంద్, ఆర్మూర్ తహసీల్దార్


రాజు, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్


సంతోష్, బాల్కొండ ఎంపీడీవో


సంతోష్ కుమార్, భీమ్‌గల్, ఎంపీడీవో


వెంకటరమణ, డొంకేశ్వర్ తహసీల్దార్


వెంకటేశ్ జాదవ్, బోధన్ ఎంపీడీవో


వెంకటేశ్వర్లు, వర్ని ఎంపీడీవో


రాజశ్రీనివాస్, కమ్మర్‌పల్లి ఎంపీడీవో


రెంజల్ ఎంపీడీవో శంకర్‌కు సన్మానం


రుద్రూర్ ఎంపీడీవో సురేశ్ బాబుకు..


ముప్కాల్ ఎంపీడీవో దామోదర్‌కు..


కోటగిరి తహసీల్దార్ సునీతకు..


నందిపేటలో ఎంపీడీవో శ్రీనివాస్‌రావుకు..

కాంగ్రెస్ పార్టీ భవన నిర్మాణ పనులు పరిశీలన



ఆర్మూర్‌టౌన్: ఆలూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన భవన నిర్మాణ పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే భవన నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. కష్టాలలో ఉన్న ప్రజలకు సేవ చేయాలని, ఏమన్నా సమస్యలు ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని ఆలూర్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్‌కు సూచించారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – లాల్ సలామ్ (తెలుగు) - 11.30; కెమెరామెన్ (తెలుగు) - 2.45; రాజధాని ఫైల్స్ (తెలుగు) 6.10; ఓయ్(తెలుగు) 9.30
- స్క్రీన్-2 – ఈగల్ (తెలుగు) - 11.30, 03.00, 6.30, 9.50
- స్క్రీన్-3 – యాత్ర-2 (తెలుగు) - 1.00, 7.05, 10.00 తేరి బాతోమే (హిందీ) 3.55
- స్క్రీన్-4 – రాజధాని ఫైల్స్ (తెలుగు) - 12.15; లాల్ సలామ్ (తెలుగు) - 3.05; హనుమాన్ (తెలుగు) - 6.20, 9.40